**వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ...**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆశించిన ఉపశమనం లభించలేదు. ఆయన దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై వచ్చే గురువారం విచారణ జరుపుతామని న్యాయస్థానం స్పష్టం చేసింది.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**చైనా రసాయన పరిశ్రమలో భారీ పేలుడు..**

చైనాలోని తూర్పు ప్రావిన్సు షాన్‌డాంగ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగతో నిండిపోయిందని, ఆకాశంలో వందల అడుగుల ఎత్తు వరకు పొగ వ్యాపించిందని అధికారిక మీడియా వర్గాలు వెల్లడించాయి. పేలుడు ధాటికి సమీప ప్రాంతాలు దద్దరిల్లాయి.


సూర్యాపేట | బుధవారం | 28-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:81 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారతీయ సిందూరం ప్రాముఖ్యతను చాటామన్న అమిత్ షా
- పాక్ ఉగ్రస్థావరాలపై దాడులతో దేశం గర్వపడేలా చేశామని వ్యాఖ్య
- మోదీ వల్లే ఇది సాధ్యమైందని, శాంతికి భంగం కలిగించేవారు బాధతో మూలుగుతున్నారని వెల్లడి

న్యూఢిల్లీ,మే27,(నిజం చెపుతాం) 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారతీయ మహిళల నుదుటిన వెలిగే సిందూరం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేశామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిందని అన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించి, దేశం గర్వపడేలా చేశామని, ఇది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే సాధ్యమైందని ఆయన కొనియాడారు.దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన శక్తులను వెనక్కి తరిమికొట్టామని, ఇప్పుడు వారు తమ చర్యలకు పశ్చాత్తాపంతో బాధపడుతున్నారని అమిత్ షా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, నిఘా వర్గాల కచ్చితమైన సమాచారం

డాలస్‌లో తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్

## రజతోత్సవ వేడుకలు

- లండన్‌లో 'ఇండియా వీక్ 2025'లో కేటీఆర్ కీలక ప్రసంగం
- అమెరికా, లండన్ పర్యటనకు బయల్దేరిన కేటీఆర్
- వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులతో కేటీఆర్ సమావేశాలు







రాజీవ్ యువ వికాసం పథకంతో...

## 5 లక్షల మందికి లబ్ధి...

**రాజీవ్ యువ వికాసం పథకంపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క సమీక్ష**

- జూన్ 2 నుంచి 9 వరకు మంజూరు పత్రాల పంపిణీకి నిర్ణయం
- జూన్ 15 తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ ప్రారంభం
- తొలి దశలో లక్ష రూపాయలలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ జారీ

హైదరాబాద్,మే27,(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

టికెట్ ధరల గురించి ఫిల్మ్ ఛాంబర్

## ద్వారానే రావాలి

- జనసేన నేతలున్నా చర్యలు తప్పవన్న పవన్ కల్యాణ్
- తన సినిమాకు కూడా ఇదే వర్తిస్తుందన్న డిప్యూటీ సీఎం
- థియేటర్ల బంద్ వెనుక శక్తులపై విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్




చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగాన్ని

## ఉల్లంఘిస్తోంది

- తెనాలిలో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు
- పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ధ్వజం
- హక్కులను కాలరాస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపాటు




భారత్ తో చర్చలకు

## మేం సిద్ధం..

- ఇరాన్ అధ్యక్షుడితో సమావేశం అనంతరం షరీఫ్ ప్రకటన
- కశ్మీర్ సహా అన్ని అంశాలపై చర్చలు జరపాలని డిమాండ్
- ఉగ్రవాదం, పీవోకేపై మాత్రమే చర్చలని స్పష్టం చేసిన భారత్




ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే

## మౌనంగా ఉండబోము

- సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదన్న ప్రధాని
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోందని మోదీ వ్యాఖ్య
- పాక్‌లో ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని ఆరోపణ
- శాంతిని కోరుకుంటాం, కానీ పరోక్ష యుద్ధంతో వస్తే సహించబోమని స్పష్టీకరణ




దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు."ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది

ఖైరతాబాద్ గణేశ్: 71వ ఏడాది ఉత్సవాలకు

## ఏర్పాట్లు షురూ

- ఖైరతాబాద్ మహాగణపతి 2025 పనులకు జూన్ 6న శ్రీకారం
- నిర్జల ఏకాదశి నాడు కర్రపూజతో విగ్రహ తయారీ ప్రారంభం
- గతేడాది 70 అడుగుల మట్టి విగ్రహంతో దర్శనమిచ్చిన గణపయ్య

హైదరాబాద్,మే27,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో గణేశ్ నవరాత్రులంటే ముందుగా గుర్తొచ్చేది ఖైరతాబాద్ మహాగణపతి. ఏటా ఇక్కడ కొలువుదీరే భారీ గణనాథుడిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాదికి సంబంధించిన ఖైరతాబాద్ గణేశ్ విగ్రహ ఏర్పాటు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ, శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఖైరతాబాద్ సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది 71వ మహాగణపతి విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు మొదలయ్యాయి.



## సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టుల లొంగుబాటు



చర్ల: ఛత్తీస్ గఢ్ లోని సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్జీఏ(పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్లో చురుకుగా ఉన్న నలుగురితో సహా 18 మంది లొంగిపోయారు.వారిలో 10 మందిపై గతంలో మొత్తం రూ.38 లక్షల రివార్డు ప్రకటించారు. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు వీరు లొంగిపోయారు. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు.

కార్యకర్తలే మా అధినేతలు..

## వారే మా ప్రాణం..

- కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు
- పార్టీకి కార్యకర్తలే అసలైన యజమానులని ఉద్ఘాటన
- వారి త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి



## దుబ్బ కాలువ రోడ్డు సమస్య తక్షణమే పరిష్కారం చూపిన: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మునుగోడు మే 27 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన దుబ్బ కాలువ రోడ్డు చాలా కాలంగా గుంతలమయంగా మారింది... ఇటీవల ఇంటిగ్రేటెడ్ స్కూలు స్థల పరిశీలనకోసం అటువైపు వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గుంతల మయమైన రోడ్డుపై ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరును చూసి వెంటనే అధికారులను పిలిపించి గుంతలు పూడ్చి రోడ్డు వేయాలని ఆదేశించారు. శాసనసభ్యుడి ఆదేశాల మేరకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేస్తున్నారు... దీంతో దుబకాలువకు వెళ్లే ప్రయాణికులతో పాటు మునుగోడు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

## జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి

**- తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 27(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని లితెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని,ప్రజా సమస్యలపై నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం



చౌటుప్పల్,మే27 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.తేదీ 27-5-2025 మంగళవారం అమావాస్య అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై,వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం మహా గొప్పది అని అన్నారు.ఈ అన్నదానం నా చేతుల మీద ప్రారంభించడం నా జన్మ ధన్యమైనదని అన్నారు.ఈ అమావాస్య అన్నదాన కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రముఖ మంచిగంటి భాస్కర్ గుప్తా,సోమారం సత్య గుప్త,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,పోలాడు వెంకటేష్ గుప్తా,నాంపల్లి శ్రీనివాస్ గుప్తా,దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా,తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా,దాచేపల్లి రాజు,విజయ్,కామిశెట్టి ప్రభాకర్,గజ్జల భాస్కర్,గోరంటి నరసింహరాజు,మంచికంటి రమేష్,చెరుకు అశోక్,గట్టు రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 30న నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

**- పెండింగ్ వేతనాల విడుదల కోసం,ఉపాధి చట్ట రక్షణ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 27(నిజం చెపుతాం)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మికులతో కలిసి ధర్నా జయప్రదం కోరుతూ..కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత జనవరి నుండి నూతన జాబు కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది వ్యవసాయ కూలీలు,పేదలు ఉపాధి హామీ పథకంలో పనిచేసే పరిస్థితి లేదని ఇప్పటికైనా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి నూతన జాబు కాడ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చట్టంలో వారం వారం డబ్బులు చెల్లించాలని ఉన్న నెల రోజులకు ఒక్క సారి డబ్బులు ఇస్తే కూలీల కుటుంబాలు ఏమి తిని బతకాలని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా వారం వారం డబ్బులు చెల్లించాలని,200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని,గ్రామ పంచాయతీ ద్వారా ఉపాధి కార్మికులకు తాగడానికి నీళ్లు అందించాలని,ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి పెండింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఈ నెల 30న నిర్వహిస్తున్న ధర్నాలలో ఉపాధి హామీ కార్మికులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య,చొక్కాకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,ఉపాధి హామీ కార్మికులు పుల్లెల శ్రీలత,మెరుగు లక్ష్మమ్మ,గజ్జి కవిత,దేశెట్టి పద్మ,మెరుగు స్వాతి,కొండమడుగు మడుగు పద్మ, కొండమడుగు కావ్య,పుల్లెల సంతోష,గజ్జి పద్మ, పల్లెర్ల ప్రమీల,అందె మనమ్మ,కొండ భాలమని,బొడ్డు ధనలక్ష్మి,దొమ్మాటి శంకరమ్మ,గడ్డం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్**

మోటకొండూరు: మే 27(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదు గతంలో జరిగినటు వంటి పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ ప్రమాదంలో ఏ ఒక్క కార్మికుని కూడా కోటి రూపాయలు ఇప్పిచ్చిన దాఖలాలు లేవు మీరు ఇవ్వాలా మా ఎమ్మెల్యేపై మాట్లాడితే ఆలోచించి మాట్లాడాలి.గత కొద్ది రోజుల క్రితం కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ క్లూజివ్ కంపెనీలో బాంబు పేలుడు ఘటనలో జరిగిన సంఘటన ప్రదేశానికి హుటా హుటిన వెళ్లి వాళ్లకు ఆత్మస్థైర్యం నింపి వెంటనే తగిన చర్యలు తీసుకున్న మా ప్రజా నాయకుడు బీర్ల ఐలన్న చనిపోయిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున అదే కుటుంబానికి చెందిన వారికి ఒకరికి ఉద్యోగం మిగతా గాయపడ్డ కార్మికులకు దవాఖాన ఖర్చులతో పాటు 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని యాజమాన్యాన్ని రప్పించి ఒప్పించి మెప్పించి ప్రజల సమక్షంలో నిర్ణయించడం జరిగింది.దీన్ని చూసి ఓర్వలేక ఇన్ని సంవత్సరాల నుండి అవాకులు చివాకులు పేలు లుతున్నటువంటి మీ నాయకుడు కార్మిక సంఘం అధ్యక్షునిగా ఉండి కూడా గతంలో ప్రమాధవశత్తు జరిగినటువంటి సంఘటనలో ఏ ఒక్కరికైనా ఏ కార్మికునికైనా మీ నాయకుడు ఇప్పించిండా చనిపోయిన వారికి తక్కువ డబ్బులు ఇప్పించి మిగతా సొమ్ము నొక్కేసి కార్మికుల పొట్ట కొట్టింది మీ నాయకుడు కార్మికుల కష్టార్జితాన్ని దోచుకొని దాచుకొని కోట్ల కొద్ది రూపాయలు సంపాదించుకుంది మీ నాయకుడు మా నాయకుడు బీర్ల ఐలన్న కార్మికుల పక్షాన నిలబడి వాళ్లు తన కుటుంబ సభ్యులుగా భావించి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చనిపోయిన కార్మిక కుటుంబాలకు అండగా ఉండడం చూసి కోటి రూపాయలు ఇప్పించడం చూసి ఓర్వలేకనే ఈర్షతో మీ విలువలు పోతున్నాయి అని ఉద్దేశంతో మీ ఉనికిని కాపాడుకుంటానికే మీ నాయకుడు దగ్గర మెప్పు పొందడం కోసం ఈ రకమైనటువంటి అబండాలు వేయడం తగదు మరొకసారి మా ప్రజా నాయకునిపై అబండాలు ఆరోపణలు అసత్య ప్రచారాలు చేసినట్టయితే ఖబర్దార్ ఈలాగే ప్రవర్తిస్తే మీఇంటిని అదే కార్మికులతో ముట్టడిస్తాం ఎవరు న్యాయం చేశారో ఎవరు న్యాయం చేయలేదో కార్మికుల ముందే తేల్చుకుందాం.. ఇంటిని ముట్టడించి వారి సమక్షంలో తగిన గుణపాఠం చెప్తాం ఖబర్దార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జాంగిర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగ గౌడ్,జిల్లా కార్యదర్శి నిమ్మాని సుబ్రహ్మణ్యం,మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, జిల్లా మహిళా కార్యదర్శి బోట్ల కవిత,జిల్లా నాయకులు రాజు దొర, మోటకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య,యువజన కాంగ్రెస్ మూటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, సికిందర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్,చందపల్లి కురుమ సంఘం అధ్యక్షులు కందారపు కిష్టయ్య,సికిందర్ నగర్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సుభాన్,గంధ మల్ల శీను, సీనియర్ నాయకులు బిక్షపతి,యువజన నాయకులు ఉదయ్ గౌడ్,అద్దమడుగు నాగరాజు,ఆటో యూనియన్ నాయకులు అంగడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## టిజేఆఫ్ రజతోత్సవ సభకు తరలిరండి...

**- భువనగిరిలో రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరణ**
**- యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ**
**- రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 27(నిజం చెపుతాం)తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (టి జె ఆఫ్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్,టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టియూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ లు పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆనాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసుకొని జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధన కోసంఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గౌరవ అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను హైదరాబాద్ జల విహార్ ఆడిటోరియంలో 31 మే 2025న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని,ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల రాజు,ఆసంఘం రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖాజా,నీల కిరణ్,బూడిద శ్రీహరి,కేతావత్ తిరుపతి నాయక్,జిల్లా నాయకులు హమీద్ పాషా,గడ్డమీది చంద్రం గౌడ్,జి.సంజీవరావు, నర్సింగరావు,కన్నే కంటి శ్రీనివాసచారి,భువనగిరి మండల అధ్యక్షుడు కురిమిండ్ల రాజు గౌడ్,బోయిన మల్లేశం,పిన్నింటి బలరాంరెడ్డి, దండు కృష్ణ,సురుపంగ కుమారస్వామి,ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్, చెన్రాజు శేఖర్,పిట్టల రమేష్,బూడిద రిషికేష్, చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.



## జీవాలకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్**

చౌటుప్పల్,మే27(నిజం చెపుతాం): గొర్రెలు,మేకలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు.మంగళవారం చౌటుప్పల్ వృత్తిదారుల భవనంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవాలకు ఉదయం పూట మందల వద్దనే ప్రభుత్వ వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉందనే సాకుతో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల నుండి తప్పించునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.గొర్రెల మేకల పెంపకందార్ల సమస్యల పరిష్కారం కోసం జియంపియస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహా,జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహా,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం,కార్యదర్శి మద్దెపురం రాజు,సీనియర్ నాయకులు చేగూరి నర్సింహా,నారి వెంకటేష్,చలమంద రాజు,రాజేష్,జెనిగల యాదయ్య,నెల్లికంటి జంగయ్య,దుర్గం అయిలయ్య,బాలెం శంకరయ్య,గజ్జి పాండు,బీమనబోయిన బాలరాజు,నారి బాలకృష్ణ,రామస్వామి,బద్దుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడులు నిలబడాలి - చదువుల్లో అంతరాలు పోవాలి

**- తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ప్రచార జాతకు స్వాగతం పలికిన .ఎస్.యు.టి.యఫ్ మండల శాఖ అధ్యక్షులు .రామారావు**

డిండి మే 27, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రాములో నేడు మండల శాఖ బాధ్యులు తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడతాం అనే సంకల్పంతో ముందుకు పోతున్న ప్రచార జాత రెండవ రోజు డిండి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. ఎందుకనగా ప్రైవేట్ బడిలో లక్షలు పోసి చదువుతున్నటువంటి విద్యార్థి ప్రభుత్వ బడిలో ఎలాంటి ఫీజులు లేకుండా చదువుతున్న పేద విద్యార్థికి అంతరం ఏర్పడుతుంది. ప్రభుత్వం ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమానికి



టి.ఎస్.యు.టి.యఫ్ మండల శాఖ అధ్యక్షులు .రామారావు,కోశాధికారి. శ్రీను ,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ యం. ఖాజా రహమతుల్ల,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్.నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, సీనియర్ నాయకులు .తిరుపతయ్య,యాదయ్య, కార్యకర్తలు, నాగలక్ష్మి,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డుసమస్యలు పరిష్కార మార్గం

హుజూర్ నగర్ మే 27 నిజం చెపుతాం న్యూస్ అన్ని వార్డులకు ఆదర్శంగా 14 వ వార్డు పందుల సమస్య ద్వారా బాధపడుతున్న 14వ వార్డ్ ప్రజల సమస్య సానుకూల పరిష్కారం చేసిన కోలపూడి యోహాన్ మరియు పెద్దల ద్వారా పరిష్కారం హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ 14వ వార్డులో ఏళ్ల తరబడి బాధపడుతున్న పందుల సమస్యను వార్డు అధ్యక్షులు కోల్లపూడి యోహాన్, సిగ సత్యనారాయణ మరియు వార్డు పెద్దల సమక్షంలో పరిష్కరించడం జరిగింది యోహాన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పందుల ద్వారా ఇబ్బంది పడుతూ వాటి ద్వారా వచ్చే దుర్వాసన ఈగలు దోమలతో అనారోగ్యాలతో బాధపడుతూ ఆ ప్రాంత ప్రజలు ప్రతిరోజు తెలియచేస్తుండగా ఈరోజు పందుల యజమానులను పిలిపించగా వారు కొంత సమయం అడుగగా వచ్చేనెల 15వ తారీకు లోపల శాశ్వతంగా దూర ప్రాంతాల్లో సాదుకుంటామని లేదా అమ్ముకుంటామని తెలియజేశారు సమస్య సానుకూలంగా జరిగినందున ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోలపుడి యోహానశిగ సత్యనారాయణ, పెద్దారపు



రామకృష్ణ, కోలపూడి కాంతయ్య, నమ్మజు నవీన్, కొమరం పిచ్చయ్య, అంజయ్యరేపాకుల నారాయణకిట్టుమువ్వ బాబు, రాతి కింది వీరబాబు, కోటేశ్వరరావు, వడ్లానపు కొండలు, పెంద్ర బిక్షం, పెంద్ర రాంబాబు, ఎర్రమ్మ, మోడీ గాడు, శివనేని అబ్రహం, రాధా, షద్రక్, అంజమ్మ, సువార్త, మైసమ్మ, పిచ్చమ్మ, బాబు, సావిత్రి, రత్తమ్మ, సంతోషమ్మ, ఎంకమ్మ, వీరబాబు, లక్ష్మి, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# యోగ ప్రాముఖ్యతను గుర్తించాలి





సంస్థాన్ నారాయణపురం,మే 27,(నిజం చెబుతాం) సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి యోగా థీమ్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతోటి యోగ 2025 జూన్ 21 నిర్వహించాలని అందులో భాగంగా నారాయణపురంలో యోగ యొక్క ప్రాముఖ్యతను ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపురం మెడికల్ ఆఫీసర్ ఏ కవిత,ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్నటువంటి ప్రజలకు వయోవృద్ధులకు యువకులకు వివరించడం జరిగినది.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి యోగ దినోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పి కవిత,పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్,యోగ ఇన్స్ట్రక్టర్లు సిలువేరు సైదులు,ఝాన్సీ,ఆశ వర్కర్ సరిత, ప్రజలు,పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నేరేడుచర్ల మే 27 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా పట్టణంలోఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500, మంది పేద ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగినది.ఆర్యవైశ్య సభ్యుల దాతల సహాయ సహకారంతో కావున ప్రతి ఒక్క దాతకు పేరు పేరున ధన్యవాదాలు కమిటీ వారు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస రావు, కందిబండ శ్రీనివాసరావు,పాల్వాయికృష్ణమూర్తి, గుండా సత్యనారాయణ,వుటుకురినటరాజ్,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,జులురి అశోక్, రాము గరిణె వెంకన్న రాచకొండ శ్రీను, రాచకొండ రవి కట్టమురిమధు,పాలువాయిగోపాలకృష్ణా,పయిడిమర్రి వాసు,మాశేట్టి సైయిదయ్య, రేపాల మహంతు సాయి, నీలా



రాంముర్తి ,బోడ్డు నాగేశ్వరావు, గరిణవెంకన్న,కామెశ్వరావు ,కందిబండ సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్- వాసవి వనిత అన్నదానంకార్యక్రమం





హుజూర్ నగర్ మే 27 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ (అన్నదానం) దాతల సహకారంతో 350 మందికి పైగా జరిగినదిజెడ్ సిరామ నరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి కార్యదర్శి తిపురిశెట్టి ప్రవళిక హరీష్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు దాస నాగేశ్వరావు మట్టపల్లి శ్రీమన్నారాయణ గెల్ల కొండలరావు బూరుగు శ్రీనివాసరావు స్వామి గోపి గుడిపాటి ప్రవీణ్ కనుమల్లపూడి హనుమంతరావు కంది బండ గోపాల్ ఊటుకూరు బాలాజీ రాజేశ్వరి చల్లా నిత్యశ్రీ చిలంచర్ల గీతా ఆనంద్ అరుణ భూపతి వరలక్ష్మి చేపూరి పావని సోమిశెట్టి స్రవంతి మనీ అపర్ణ మౌనిక తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు -రేషన్ కార్డులు ఇవ్వాలి



**- ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలి**

**- భూ భారతిని పారదర్శికంగా అమలు చేయండి**

**-సిపిఐ డిమాండ్**

గరిడేపల్లి మే 27 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, భూ భారతి ని పారదర్శికంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రవంతి కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో, చాలా గ్యారంటీలను ఇచ్చి రెండవ సంవత్సరం అవుచున్నా, ఇంతవరకు మొదలు పెట్టలేదని, మొదలు పెట్టిన గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదని ఆయన అన్నారు. ప్రజలకు మాటలు చెప్పి మభ్యపెట్టకుండా అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు, డి అంజి, పంగ ఈదయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచ్ హుసేన్, అంబటి గోవిందరెడ్డి, పంగ వేణు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించిన మంత్రి రాష్ట్ర సంచాలకులు

హుజూర్ నగర్ మే 27 నిజం చెపుతాం న్యూస్ ఉత్తంకుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, నీ సందర్శించి హుజుర్ నగర్ అభివృద్ధి పనులలో భాగంగా నేడు హుజుర్ నగర్ మార్కెట్ యార్డ్ ను సందర్శించి అవసరమైన పనులను గుర్తించి నా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీమతి జి. లక్ష్మి బాయి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ లక్ష్మణ్ గౌడ్మార్కెటింగ్ శాఖ వరంగల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ మార్కెటింగ్ నల్గొండ డి ఈ ఈశ్రీ రవీందర్ రెడ్డి హుజుర్ నగర్ మార్కెట్ యార్డ్ ను సందర్శించి అవసరం అయిన పనులను పరిశీలించారువీరి వెంట హుజుర్నగర్ మార్కెట్ చైర్మన్ శ్రీమతి దేశముఖ్ రాధిక అరుణ్



కుమార్ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే గొప్పదానం అన్నదానం

**-పట్టణ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ బాబా -**

కోదాడ, మే 27 ( నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా కోదాడ దుర్గాపురం శనగల రాధాకృష్ణ ఆశ్రమంలోఘనంగా పుట్టినరోజు వేడుకలను జరూపుకున్నారు సయ్యద్ బాబా ఈ సందర్భంగా ఆయన పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల ముఖ్యులు గా పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రారంభించారు తదనంతరం ఆశ్రమంలో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సయ్యద్ మాట్లాడుతూ ఎన్ని కోట్లు ఉన్న పట్టెడు అన్నదానం చేసి అనాథలైన పిల్లల ఆకలి తీర్చడంలో పట్టరాని ఆనందం సొంతం చేసుకున్నానని అన్నారు అన్ని ఉన్నవారికి దానం చేయడంలో తృప్తి నివ్వని నా జన్మదిన వేడుకలు ఎవరు లేని అబం శుభం తెలియని ఈఆశ్రమ బాలవికలాంగులకు ఒక్క పూట ఆకలి తీర్చడంతో కళ్ళల్లో ఆనంద భాష్పాలు తిరిగాయి అన్నారు. తదనంతరం సామినేని ప్రమీల మాట్లాడుతూ ఒక్కపూట ఈ అనాధ మానసిక వికలాంగుల పిల్లలకు అన్నదానం చేయడంలో ఎన్ని దానాలు చేసినా రాని పుణ్యం లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ



తమ పిల్లల పుట్టినరోజు వేడుకల సందర్భంగా అనాధ పిల్లలకు గాని హృద్ధులకు గాని వారి మధ్యలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకొని వారిని ఆనంద పరిచి ఒక్కపూట ఆకలి తీర్చి దేవాది దేవుళ్ళ ఆశీర్వచనాలు పొందాలని చూచనలు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ షేక్ మదర్, ధారావత్ స్వామి వేముల రవి, వల్లెపు ముత్యాలరావు, తురక వెంకన్న, శనగల సతీష్, షేక్ నజీర్, తదితరులు పాల్గొని సయ్యద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు...

మే 27 పాలక వీడు నిజం చెపుతాం న్యూస్ పాలకవీడు మండలం, రాఘవపురం గ్రామం లో మాతంగి ప్రేమ్ కుమార్ ఇంటిలో ఆరుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుచున్నారన్న సమాచారం మేరకు పాలకవీడు %ూ×% తన సిబ్బంది తో వెళ్ళి మాతంగి ప్రేమ్ కుమార్ ఇంటి ని రైడ్ చేయగా ఇంటి యజమాని మాతంగి ప్రేమ్ కుమార్, పెరబోయిన వెంకన్న, భూక్య నాగ, పల్లా రవి, అవిరబోయిన వీరయ్య మరియు అజ్మీర శంకర్ లు డబ్బులు పెట్టి పేకాట ఆడుచుండగా అదుపులోనికి తీసుకొని వారు పేకాట లో పెట్టిన డబ్బులు రూ!! 21,200/-, పేకముక్కలు లను స్వాదీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు%ూ×% లక్ష్మీ నరసయ్య తెలియజేశారు





# ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

హుజూర్ నగర్ మే 27 నిజంచెపుతాం హుజూర్నగర్ మెయిన్ రోడ్డుపై పెట్టుకుంటున్న వారితో హుజూర్నగర్ ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు మీ బండ్ల వద్దకు వస్తున్న కస్టమర్లు తమ బండ్లు ను రోడ్డు మీద పెట్టి మీ వద్ద వ్యాపారం చేయటం వల్ల ట్రాఫిక్కు చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి కావును మీరు మీ బండ్లను తారు రోడ్ ఎక్కకుండా డ్రైనేజీ మీద పెట్టుకొని వ్యాపారం చేసుకోవాల్సిందిగా విభవించినారు ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్తయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



పాలేరు, మే 27 ( నిజం చెపుతాం న్యూస్ )ది.27-05-2025న మేడేపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతన్నాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ పై అందిస్తున్న జిలుగు పచ్చిరోట్టె విత్తనాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పచ్చి రోట్టె పంటల సాగు ద్వారా నేల నాణ్యత మెరుగవుతుంది. ఇది పోషక విలువలతో కూడిన ఆహారధాన్యాలు గా ఉపయోగపడతాయి అని అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పోందేలా ఈ విత్తనాలను సబ్సిడీ తో అందిస్తున్నాం. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు పంటల తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అనేక పధకాలను తీసుకువస్తోందని, వాటిని గ్రామ స్థాయిలో ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సోసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, బుచ్చయ్య చౌదరి, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలంలో మూత పడుతున్న కంకర క్రషర్లు

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి వెళ్ళతున్న కంకర క్రషర్లు**

**బిఇక్కడ అధికారులు, నాయకుల వత్తిడి తట్టుకోలేక మూత పడుతున్నట్లు సమాచారం**

**- అమాంతంగా పెరగనున్న ధరలు..**

**సామాన్యులకు సైతం ఇక దోరకని కంకర**

పాలేరు మే 27 ( నిజం చెపుతాం న్యూస్ )నిరత్యం రణగొణ ధ్వనుల మద్య 24 గంటలు సైతం నడిచే మిషన్లు ఇక మూగబోయాతున్నాయనే చెప్పాలి. ఎప్పుడు కాస్త విశ్రాంతి దొరుకుతుందా అని చూసే కూలీలు ఇప్పుడు పనిలేకపోవటంతో ఉపాధి కోల్పోయి కుటుంబం భారంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పది కంకర క్రషర్లు ఉండగా నిత్యం భారీ యంత్రాలు పని చేస్తూ పెద్ద పెద్ద రాల్లు పిండి చేసి కంకర, డస్టుగా మారుస్తుంటాయి. కంకర డస్టుకు సైతం మార్కెట్ లో విపరీతమైన డిమాండ్ ఉంది. క్రషర్లులో రోజు రూ. లక్షల్లో వ్యాపారం చేస్తు వందల కుటుంబాలకు ఉపాదిని కల్పిస్తుంది. అలాంటిది క్రషర్లు ఇప్పుడు మూతపడ్డాయి. ఏ క్రషర్ వద్దకు వెల్లినా మైనింగ్ అధికారులు మూసేయమన్నారు అనే సమాదానమిస్తున్నారు. గంతలోనే మండలోని ప్రతి క్రషర్ వద్దకు వెల్లిన మైనింగ్ అధికారులు క్రషర్లు ఆపాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. క్రషర్లుకు ఎటువంటి ముందస్తుగా ఎటువంటి నోటీసు కూడా ఇవ్వకుండానే అన్ని క్రషర్లకు బందు చేయించారనే అరోపనలు కూడా బలంగానే గతంలో వినిపించాయి. పనులు నిలిపి వేసి ఆదాయాన్ని ఎందుకు పొగొట్టుకుంటున్నారని జోరుగా చర్చ జరుగుతన్నది. మధిర నియోజకవర్గంలో ఇటీవల వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల జరుగుతుండగా కంకర, డస్ట్ ప్రధాన ముడిసరుకు. మండలంలో అధికంగా ఉన్న కంకర క్రషర్లు కోట్ల రూపాయల ఆర్డర్లు వచ్చినట్లు సమాచారం..

**గంతలోనే నెల రోజులు పాటు అగిన క్రషర్లు...**

కూలీలకు రోజులు గడుస్తున్న క్రషర్లుపై ఎటూ తేలకపోవటంతో మేము చెప్పే వరకూ రావద్దని వర్కర్లకు చెప్పటంతో తమ ఉపాది ఎక్కడ పోతుందేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాలకు సైతకం ఇక్కడ నుంచి కంకర, డస్ట్ తీసుకెలతారు అన్ని క్రషర్లు మూతపడటంతో నిర్మాణ పనులు చేస్తున్న వారూ ఇబ్బంది పడుతున్నారు. కొద్ది రోజులు ఇలా సాగితే నిర్మాణ పనులు ఆగిపోయి ఆ కార్మికులు సైతం ఉపాది కోల్పోయే ప్రమాదం ఉన్నది.

**ముదిగొండ నుండి అమరావతికి వెళుతున్న క్రషర్లు...**

మండలంలో ఉన్న రెండు మూడు క్రషర్లు మిషనరీతో సహా అమరావతికి వెళుతున్నట్లు సమాచారం. దీంతోనే ఇక్కడ అధికారుల వత్తిలు తట్టుకోలేకనే ఇక్కడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతికి వెళ్లేందుకు సిద్ధమయ్యారానే సమాచారం



కూడా గట్టిగానే వినిపిస్తుంది. ముదిగొండలో మొట్టమొదటి 40 సంవత్సరాలు క్రితం పెట్టిన పటేల్ కంకర క్రషర్ కూడా స్క్రాప్ కు పడేశారు, ఇన్ని సంవత్సరాలగా మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తూ నేడు మాత్రం క్రషర్లు మిషనరీ మూగబోవటంతో కూలీలు ఒక సారిగా రోడ్డు నా పడ్డారు.

**అమాంతం పెరగనున్న కంకర ధరలు...**

ప్రస్తుతానికి మండల ప్రజలకు అందుబాటులో ఒక టన్ను రాక్ స్టాండ్ రూ.400/-, 40 ఎం ఎం మెటల్ రూ.400/-, వి ఎస్ ఐ -20 ఎం ఎం మెటల్ రూ.500/-, వి ఎస్ ఐ -10 ఎం ఎం మెటల్ రూ.350/-, జి.ఎస్.బి రూ. 350/- కలవు. ఇప్పుడు మండలో క్రషర్లు మూతపడ్డంతో ధరలు అమాంతం పెరగనున్నాయి. ఒక టన్నుకి రెండు, మూడు వందలు ఒకే సారి పెరుగుతున్నాట్లు సమాచారం. ఇదే నిజమేయితే సామాన్య ప్రజలకు ఇక కంకర అందుబాటులో లేదనే చెప్పాలి.

# జీళ్ళచెరువు నిరుపేద విద్యార్థులకు అర్థిక చేయూత..



పాలేరు, మే 27 ( నిజం చెపుతాం న్యూస్ జీళ్ళచెరువు హైస్కూల్ లో ఇటీవలే విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నలుగురు పేద విద్యార్థులకు పై చదువులు కోసం మన స్కూల్ పూర్వ విద్యార్థి సువర్ణకంటి రామారావు వారి తండ్రి గారైన సువర్ణకంటి శంకర్ గారి జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరికి రూ.10వేల చొప్పున అర్థిక సహాయం అందించగా, ది. 27-05-2025 కూసుమంచి తహసిల్దార్ వి.రవి కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వ విద్యార్థులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, సువర్ణకంటి లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్య, పాగోలు సన్నిరాజా, తల్లిదండ్రులు మల్సూరు, రమేష్, వెంకన్న, వీరబాబు, అలీ, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పున:నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**

పాలేరు, మే 27 ( నిజం చెపుతాం న్యూస్ ది.27.05.2025 న యడవల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న మహోత్తర ఆలయ పున: నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం అయ్యేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. రూ. 4కోట్ల 75 లక్షలతో పునర్నిర్మాణం చేపట్టనున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాట్లను మండల నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న మహోత్తర కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు హాజరవుతున్నారన్నారు. ముందుగా



పురాతన ఆలయంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని పున:నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. మండలంలో వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రజలకు బస్సులు ఏర్పాటుతో పాటు ప్రజలకు అవసరమైన వసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ట కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉ



ంటుందన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, బుల్లేట్ బాబు, జోన్ ఇంచార్జ్ కందిమళ్ళ వీరబాబు, చెరుకుపల్లి రాంబాబు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్థంతి



**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

పాలేరు, మే 27 ( నిజం చెపుతాం న్యూస్) ది.27.05.2025 న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వివిధ ఓదాలలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజలలో



**- తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పని విధానం అభినందనీయం**

**- సామాన్యుల తహసిల్దార్ గా పేరు తెచ్చుకున్న పున్నం చందర్**

బోనకల్ , మే 27: నిజం చెపుతాం:బోనకల్ మండలం నుండి




బదిలీపై వెళ్లిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పని విధానం అభినందనీయమని బోనకల్ మండలం రాజకీయ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు మండల రాజకీయ నాయకులు, ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. తాసిల్దార్ కు శాలువలతో పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ... బోనకల్ మండలంలో గత రెండు సంవత్సరాల కాలం తాహాసిల్దారుగా పనిచేసిన పున్నం చందర్ సామాన్యుల తాసిల్దారిగా పనిచేశారని, ప్రతి ఒక్కరితో ఆప్యాయతగా మాట్లాడుతూ... రెవిన్యూ సమస్యలు పరిష్కరించారని, రాజకీయ పార్టీ నాయకులతోపాటు ప్రతి సామాన్య పౌరుడుతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి పట్ల పార్టీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. పూర్ణచంద్ర చేసిన సమస్యల పరిష్కార విధంగా కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సిపిఐ సిపిఎం మండల నాయకులు,మండల ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, మండల డీలర్లు, ప్రెస్ క్లబ్ వన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక నియోజకవర్గ హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మంజూరైన ఇళ్లనిర్మాణ పనుల్లో గ్రౌం డింగ్, బేస్‌మెంట్, మార్క్‌అవుట్, రీ-వెరిఫికేషన్ తదితర అంశాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన పాయం వెంకటేశ్వర్లు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యే వి ధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, తక్కు వ ఖర్చుతో ఇళ్లనిర్మాణ విధానాన్ని లబ్ధిదారుల కు అవగాహన కల్పించాలని హౌసింగ్



అధికా రులను ఆదేశించారు. ఇళ్లనిర్మాణ పురోగతి వివ రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌యాప్‌లో నమో దు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని



సూచిం చారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధి దారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఓసి విస్తరణకు మేము వ్యతిరేకం కాదు. బొగ్గు తీయండి

**- కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ అధికారులదే.**
**- రాజుపేట ,విఠల్ రావు నగర్ గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి న్యాయం చేయాలి.**
**- ప్రజల ఆరోగ్యాలు సింగరేణికి పట్టవా? కేవలం బొగ్గు మాత్రమేనా**
**- బి .అయోధ్య (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి అధికారులకు బొగ్గు ఉత్పత్తి లాభాల వాటా తప్ప. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు సింగరేణికి లేదా అని లిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య ప్రశ్నించారు ప్రభుత్వం ఎందుకు త్వరగా సేకరణ చేస్తుందో తమరికి అర్థం కావడం లేదని ఓసి విస్తరణలో భాగంగా రాజుపేట విట్టల్ రావు నగర్ గ్రామాలకు సుమారు 35 మీటర్ల దూరంలోనే ఈ పనులు కొనసాగుతున్నాయని ఇవి కొనసాగితే ఈ ప్రాంత ప్రజలు అక్కడ నివసించే పరిస్థితి ఉండదని, ఇప్పటికే దుమ్ము, దూళి ఇండ్ల మీద పడి ప్రజలు అవి పిలుస్తూ అనారోగ్యానబారిణపడి అనేకమంది గుండెపోటులతో చనిపోతున్నారని ఈ విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు సింగరేణి బాంబు బ్లాస్టింగ్ జరిగితే ఇంట్లో ఉండే పరిస్థితి లేదని ఇప్పటికే ఇల్లులు బీటలు వారి కులే పరిస్థితిలో ఉన్నాయని ఇంకా దగ్గరకు వస్తే ఇల్లులు ప్రజలు నివసించే పరిస్థితి లేదన్నారు కావున రాజపేట విటల్ రామ్ నగర్ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి న్యాయం చేసి సింగరేణి బొగ్గును తీస్తే ఎవరికి ఇబ్బంది లేదని వారు అన్నారు మణుగూరు ఓసి విస్తరణ కోసం ఆనాడు సింగరేణి అధికారులకు అన్ని విధాలుగా అండగా నిలిచామని , మల్లేపల్లి, ఎగ్గడి గూడెం, పద్మగూడం గ్రామాల ప్రజలకు ఒప్పించి ఆనాడు ఓసి విస్తరణ సహకరించామని వారు గుర్తు చేశారు కేవలం 50 మీటర్ల దూరం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి జీఎం ఆఫీస్ ను కూలగొట్టి వేరే జీ ఎం ఆఫీస్ కట్టి నడుపుతున్నటువంటి సింగరేణి రాజుపేట ,విట్టల్ రావు నగర్ గ్రామాల ప్రజల సంక్షేమం కోసం ఎందుకు శ్రద్ధ చూపించలేకపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు అని, వారన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని రాజపేట, విటల్ రావు నగర్ గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ రామంజవరం సర్పంచ్ బాడి సతీష్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, నెమళ్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన భూక్య జాన్సన్ నాయక్



జన్నారం, మే 27, (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కొత్తూరుపల్లే పోచమ్మ దేవాలయానికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ 10 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ,మండల నాయకులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, వొడ్నల మల్లేష్, రాగి రవీందర్, కానిగంటి లక్ష్మణ్ వర్మ, ఎంబడి పోషన్న, గ్రామ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భూక్య జాన్సన్ నాయక్ కి ధన్యవాదాలు తెలియజేశారు.


# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు




ఇచ్చోడ మే 27,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో నకిలీ విత్తనాల రవణాలపై ఉక్కుపాదం మోపుతున్నట్టు ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ సత్యవతి గారు అమాయకమైన రైతులకు నకిలీ పత్తి విత్తనాలు అమ్మి మోసం చేస్తున్నారని, మంగళవారం సత్యవతి గారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని, అలాగే నకిలీ పత్తి విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# టమాటా పంటలు నీరు లేకున్న తీస్తాం

**- బోథ్ నియోజకవర్గంలో ప్రాంతాలు**
**- బేరాలాకుండా కూరగాయలు తీసుకుంటే సంతోషిస్తాం**



మే 27,(నిజం చెపుతాం న్యూస్) మన ప్రాంతంలో నీరు లేకున్నా టమాటా పంటను పండించ గలం కానీ ఇతర ప్రాంతాల నుండి టమాటా ను ఇక్కడి ప్రాంతాలకు సరాపర చేయడం వల్ల మన ప్రాంతంలోని టమాటా కు డిమాండ్ లేకుండా పోతుంది.టమాటా రైతు కష్టాలు వివరించలేనివి,అయితే ముఖ్యంగా మన ప్రాంత వాసుల్లో మార్పు రావాలి.100 కేజీ టమాటా ఇతర ప్రాంతాల నుండి వచ్చినప్పుడు ఎగబడి కొనే ప్రజలు 20 ,15 రూపాయలు కిలో అంటే కూడా ఇంకా తగ్గించరా అని అడుగుతారు వ్యాపారులను.టమాటా పంటను ఇతర డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఎగుమతి చేస్తే,టమాటా రైతులకు న్యాయం జరుగుతుంది.టమాటా ను కేవలం వంటల్లో వినియోగిస్తున్నాం.దానితో ఇతర ఉత్పత్తులు చేయడానికి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటైతే,ఫాస్ట్ ఫుడ్ లలో దొరికే సాస్ లాంటి ఉత్పత్తులు చేసి మార్కెట్ చేస్తే.మన జిల్లా టమాటా కు మంచి ప్రాధాన్యత లభిస్తుంది.పండించే రైతులకు ఆర్థిక న్యాయం తో పాటు గౌరవం లభిస్తుంది.అయ్యా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు దయచేసి మా ప్రాంతంలో కుటీర పారిశ్రమాలు ఏర్పాటు చేస్తే నేటి యువతకు చేతినిండా పని కల్పించిన వారైతారు సార్.

# బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ కు ప్రెస్ క్లబ్ -1 ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- విశేషమైన సేవలు అందించిన తాసిల్దార్ కు ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రశంశలు**

బోనకల్, మే 27: నిజం చెపుతాం:ఇటీవలే బదిలీపై వెళ్లిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పూర్ణిమ దంపతులకి మండల కాంగ్రెస్ కమిటీ,మండల రెవెన్యూ అధికారుల ఆద్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం శ్రీ సాయిబాబా ఫంక్షన్ హాల్ మందిరంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా బోనకల్ ప్రెస్ క్లబ్-1 అధ్యక్షుడు దేగల వేలాద్రి ఆధ్వర్యంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్-పూర్ణిమ దంపతులను ఘనంగా సన్మానించి మెమెంటో అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ల మాట్లాడుతూ మండలంలో 1 సంవత్సరం,9నెలల కాలంలో పున్నం చందర్ విశేషమైన సేవలు అందించారని,సామాన్యుల అధికారిగా తాసిల్దార్ పేరు పొందారని అన్నారు,వారు బదిలీపై వెళ్లిన చోట కూడా మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పున్నం చందర్ మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు యంగల అమర్,ఉపాధ్యక్షులు మందా సతనంద, ట్రెజరర్ షేక్ బాజే షరీఫ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, గౌరవ సభ్యులు షేక్ పెంటూ సాహెబ్, కొణతాలపల్లి

# అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ



పాలేరు, మే 27 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ, గృహ నిర్మాణం, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్న ఫారెస్ట్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి :

**- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**




ఉట్నూర్ మే 27: (నిజం చెపుతాం న్యూస్ ) షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాల కోసం, అభివృద్ధికి, పోడు భూముల సాగును అడ్డుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్న ఫారెస్ట్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారంఉ ట్నూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్ ఉన్న నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కోసం ప్రభుత్వం తగు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూముల సాగును అడ్డుకోవడంతో పాటుగా వారిని కేటీఆర్ ఎఫ్డీపీటీ శాంతరాం, ఉట్నూర్ ఎఫ్డీఓ రేవంత్ చంద్ర, సిబ్బందితో కలసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవనం సాగించే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములలో మొక్కల నాటేందుకు బలవంతంగా భూములను లాక్కొని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల హైదరాబాద్ లో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి సురేఖ, పీసీసీఎఫ్, ఎమ్మెల్యేలు, ఫారెస్ట్ ఆఫీసర్లు సమావేశంలో అభివృద్ధి, పోడు భూముల సాగుపై సహకరించాలని, ఇతర సమస్యలపై వివరించినప్పటికీ, సదరు అధికారులు విని విననట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో లేని అడ్డంకులు ఇప్పుడు ఎలా వచ్చాయో అధికారులకు తెలియదానని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రభుత్వ పనులు అడ్డుకోవడమే కాకుండా, ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని వీరిపై వెంటనే లీగల్ యాక్షన్ తీసుకొని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు ప్రవర్తన మార్చుకోవాలని, ఆదివాసీలపై, గిరిజనేతరులపై దౌర్జన్యాలకు పాల్పడితే, తిరుగుబాటు చేస్తే మాది బాధ్యత కాదన్నారు. నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్ లో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ లను ఎత్తివేసి, ఆదివారం అడవి పంది దాడిలో మృతి చెందిన కొడప లక్ష్మణ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఫారెస్ట్ అధికారులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ కేసు పెట్టాలి



ఇచ్చోడ మే 27,(నిజం చెపుతాం న్యూస్)ఇచ్చోడ మండల కేంద్రంలో అమాయక రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని రైతు స్వరాజ్య వేదిక అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భోర్రన్న అన్నారు. ఇచ్చోడ మండల లోని మారుమూల గ్రామాలలో అమాయక రైతులను సభ్ డీలర్లు నమ్మించి నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. మంగళవారం మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలను అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# ఇచ్చోడలో భారీ వర్షం...



ఇచ్చోడ మే 27,(నిజం చెపుతం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడం జరిగింది. ఒక్కసారిగా వాతావరణం మార్పులు చేసుకొని ఈదులు,గాలిలతో,వర్షం కుర్షింది.ఆర ఐ బి రోడ్డు పనులు మధ్యలో ఆగిపోవడంతో ఇచ్చోడ మండల రోడ్డుకు ఇరువైపులా ఉన్నకిరాణా, బట్టల షాపులతో, 'టీ సెంటర్లో' కూడా ,వర్షాపు నీరు గోదావరి నదీ పారినట్లు ఇచ్చోడ లో వర్షపు నీరు పరి పొంగిపోతుంది .డ్రైనేజీ సరిగా లేక వర్షపు నీరు ఇళ్లలోకి లోకి ఎాళ్లడంతో, ఇచోడ కాలనీవానులందరూ,ఇబ్బందులకు గురవ్నున్నారు.గ్రామపంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టింపు లేకపోయింది.ప్రజలందరూ చైత్యం లేక మండల అధికారులు ప్రజా ప్రతినిధులకు ఎంత చెప్పిన కూడా పట్టింపు లేకపోయిందని,ఇచ్చోడ గ్రామ ప్రజలందరూ ఏ దేవుడు మమ్మల్ని కాపాడుతడేమోనాని ఎదురుచూస్తుమన్నారు.

# లక్షెట్టిపేట నూతన సీఐగా రమణమూర్తి



జన్నారం, మే 27, (నిజం చెపుతాం న్యూస్): లక్షెట్టిపేట నూతన సీఐగా రమణమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అల్లం నరేందర్ హైదరాబాద్ కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ లో పని చేస్తున్న రమణమూర్తి లక్షెట్టిపేట తాలూకా నూతన సీఐగా నియమితులయ్యారు. రమణమూర్తి నూతన సీఐగా త్వరలోనే భాధ్యతలు స్వీకరిస్తారని పోలీస్ అధికారులు తెలిపారు.

# ముందస్తుగా బి ఆర్ ఎస్ నాయకుల అరెస్ట్

లోకేశ్వరం, మే 27 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో మంగళవారం మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో మండల నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి లోకేశ్వరం పోలీస్ స్టేషన్ నుండి కుంటాల పోలీస్ స్టేషన్ కి తరలించారు.వడ్ల కొనుగోలు లో జాప్యం, ఎన్నికలో ఇచిన 6 గ్యారెంటీ లను, 420 హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయంలో ఆర్లీ వంతెన మంజూరైన ఇప్పటివరకు వంతెన పనులను ప్రారంభించలేరని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే అరెస్ట్ లు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి పై మండిపడ్డారు. అరెస్ట్ చేసిన వారిలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కరిపే శ్యామ్ సుందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగంబర్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ప్రశాంత్,నాయకులు గంగాధర్ అనిల్ ఉన్నారు.

# పశువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు



## - అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు

తలమడుగు మే 27( నిజం చెపుతాం ప్రతినిధి ) తెలంగాణ మహారాష్ట్ర అంతరాష్ట్ర రహదారి లో గల లక్ష్మీపుర్ చెక్ పోస్ట్ వద్ద పశువుల అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కిషన్ మంగళవారం చెక్ పోస్ట్ ను సందర్శించారు వారు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు బక్రీద్ పండగ సందర్భంగా ఆవుల అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు వాహనాల తనిఖీ నీ చేపట్టినట్లు ఎవరైనా ఆవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం అదే విధంగా కేసు నమోదు చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు ఎవరైనా అనుమతి లేకుండా పశు వులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అక్రమ రవాణా పేరుతో గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పోలీసులు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి లావణ్య పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్టు పై అవగాహన

జనగాం జిల్లా లింగాల ఘనపూర్ ( నిజాం చెప్తాం): లింగాల ఘనపూర్ మండలం పటేల్ గూడెం గ్రామంలో కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్టు(కాటమయ్య రక్షణ కవచం) పై అవగాహన కల్పించి వారికి కిట్లు అందజేయడం జరిగింది. బి సి డి ఓ అధికారులు,జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య,లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్,జిల్లా నాయకులు వడ్లకొండ వెంకటేష్, పటేల్ గూడెం సొసైటీ అధ్యక్షులు పగిడిపల్లి రమేష్,మల్కాపురం శ్రీనివాస్,మల్కాపురం సోమయ్య,మల్కాపురం ఐలయ్య,కసబు పండు,నరేష్,శ్రీను,పరకాల శ్రీను,కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు గర్వంధుల యాదగిరి,సోమయ్య, సోమ నర్సయ్య,కల్లు



గీత కార్మికులు ఉన్నారు.

# బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ గారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 27(నిజం చెపుతాం)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంఘం మండలం పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన దత్తగిరి మహారాజ్ గారి ఆశ్రమంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారిని శ్రీ దత్తగిరి మహారాజ్ ,డాక్టర్ సిద్దేశ్వరానంద మహారాజు,ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు విజేందర్ రెడ్డి,రాజు పాటిల్,జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొమురం భీం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

లోకేశ్వరం, మే 27 (నిజం చెపుతాం ) లోకేశ్వర మండల కేంద్రంలో ఆదివాసీ నాయక్ పోడ్ సంఘ సభ్యులు మంగళవారం ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అనంతరం ఆదివాసి నాయక్ పోడ్ సంఘం సభ్యులు తమకు కమ్యూనిటీ హాల్ మరియు భీమన్న దేవుని మందిరం నిర్మించడానికి నిధులు కేటాయించాలని సీతక్కను కోరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ ఉ ట్నూరులో గల ఎంపీడీవో మరియు ఫారెస్ట్ అధికారులు గిరిజన బిడ్డల పోడు భూముల ను సాగు చేయడానికి అడ్డుపడుతున్నారని గిరిజనులకు పోడు భూమి లకు పట్టాలు ఇవ్వాలని సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కామారెడ్డి జిల్లాలో ఆదివాసి నాయక పోడు బిడ్డలకు కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని ఆ సమస్యపై కూడా మొత్తం దృష్టి పెట్టాలని ఆదివాసీ నాయక్ పోడ్ సభ్యులు కోరారు. సీతక్క మాట్లాడుతూ కొమరం భీమ్ "జల్- జంగిల్- జమీన్ " అంటూ నిజాం పాలనలో పోరాడిన వీరుడని అన్నారు. అలాగే మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనంతరం ఆదివాసి నాయక్ పోడ్ సభ్యులు విగ్రహ ప్రతిష్టాపనకు వచ్చిన నాయకులను అందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపు రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు నారాయణ







రావు పటేల్ మరియు విట్టల్ రెడ్డి, ఆత్రం సుగుణ, ఆనంద్ రావ్ పటేల్, లోకేశ్వరం మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, ఆదివాసీ నాయక్ పోడ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 27(నిజం చెపుతాం)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంఘం మండలం కేంద్రంలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన దేవాలయం శ్రీ కేతక సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారికి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు విజేందర్ రెడ్డి,ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# గోల్కొండ కోట ఇన్చార్జి ని సన్మానించిన శ్రీ జగదాంబ మహంకాళి ఆలయ నూతన చైర్మన్ చంటి బాబు...





గండిపేట్, మే 27 (నిజం చెపుతాం): గోల్కొండ కోట ఇన్చార్జి మల్లేష్ నుశ్రీ జగదాంబ మహంకాళి ఆలయ నూతన చైర్మన్ చంటి బాబు సన్మానించారుఅమావాస్యను పురస్కరించుకొని మంగళవారం ఉదయం చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవార్లకు పూజలు చేసిన అనంతరం ఆలయ చైర్మన్ చంటి బాబు, కమిటీ సభ్యులతో కలిసి కోట ఇన్చార్జి మల్లేష్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. రాబోయే బోనాల ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలని, ఆది, గురువారలే కాకుండా మంగళవారం కూడా కోటలో భక్తులకు ఉ చిత ప్రవేశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, ప్రదీపు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్ట్ భూములను కాపాడాలని మండల కేంద్రంలో ధర్నా...

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం చెపుతాం) మే27నిజాంసాగర్ మండలంలో మంగళవారం రోజున ర్యాలీ నిర్వహించడం జరిగింది మరియుఅనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్కు భిక్షపతి కి వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్ట్ భూములను ఇతర నియోజకవర్గాలకు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్కు సంబంధించి అచ్చంపేట శివారులో 680 ఎకరాల భూమి ఉందని.. అందులో ప్రస్తుతం జవహర్ నవోదయ, తెలంగాణ మోడల్ స్కూల్, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు ఉన్నాయన్నారు. మిగిలి ఉన్న భూమిని సైతం జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్, మహమ్మద్నగర్ మండలాల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ దుర్గారెడ్డితో పాటు కాంగ్రెస్,



బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ ఛైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో కొనసాగుతున్న పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ

మే 27 జడ్చర్ల (నిజం చెపుతాం ) మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలో చర్లపల్లి గ్రామంలో కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అగ్రికల్చర్ ఆఫీసర్ గోపీనాథ్ కేంద్ర ప్రభుత్వ పథకాల రైతులకు వర్తించేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని, ప్రతి రైతు పాసుబుక్ ఆధార్ కార్డ్ మొబైల్ ఓటిపి ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ లో స్థానికుల ఫిర్యాదు మేరకు మంచినీటి సమస్యని పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్

అంబర్పేట్:మే 27( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి ప్రేమనగర్ లో స్థానికంగా మంచినీటి సమస్య ఉండడంతో పరిస్థితిని సమీక్షించి సంబంధిత సిబ్బందిని పిలిపించి, సమస్య ఉ



త్పన్నమైన ప్రాంతాన్ని గుర్తించి వెంటనే మరమ్మతులు చేపించి సమస్యను పరిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, పలు పార్టీల నాయకులు జగత్ సింగ్,మనోజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య


నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27 (నిజం చెపుతాం):-నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామ శివారులో మహిళ దారుణ హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. షాపూర్కి చెందిన సాద సుమలత (35) సోమవారం నందిపేట్లో మార్కెట్కు వెళ్లి తిరిగి ఇంటికి



రాలేదు. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికారు. ఐలాపూర్ గ్రామ శివారులో ఆమె మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కరోనా కొత్త వేరియంట్.. జీజీహెచ్ లో ప్రత్యేక వార్డు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి,మే 27 (నిజం చెపుతాం):-కరోనా కొత్త వేరియంట్ వ్యాపిస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి




వైద్యాధికారులు తెలిపారు. ఈ వార్డులో 10 బెడ్ లు మహిళలు, 10 బెడ్ లు పురుషుల కోసం ప్రత్యేకంగా ఆక్సిజన్, వెంటిలేటర్ లతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరోనా లక్షణాలు ఉంటే ఆసుపత్రికి రావాలని వారు సూచించారు.

# మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27 (నిజం చెపుతాం):-అమ్మనగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ దిలీప్కు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తమ కాలనీలో వారం రోజులుగా స్ట్రీట్ లైట్స్ వెలగక అంధకారం నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చీకటి పడితే చాలు పాములు, తేళ్ల భయంతో కాలనీ వాసులు వణికిపోతున్నారన్నారు.



# డ్రైనేజీలపై ఆక్రమణలను తొలగించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27 (నిజం చెపుతాం):-నిజామాబాద్లో డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని అధికారులను కలెక్టర్ రాజీవ్ గాంధీ ఆదేశించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణుతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించి మాట్లాడారు.



# నిజామాబాద్ రైల్వే స్టేషన్లో పర్యావరణ అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27 (నిజం చెపుతాం):- నిజామాబాద్ రైల్వే స్టేషన్లో పర్యావరణ అవగాహన కార్యక్రమం జరిగింది. కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లపై నిషేధం గురించి వ్యాపారులకు అవగాహన కలిపించారు. ప్లాస్టిక్ వాడితే వ్యాపారులకు జరిమానా వేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సదాశివుడు, హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ సాగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో వరంగల్



ఇల్లంతకుంట మే 27(నిజం చెపుతాం)శ్రీ మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకొని నేరుగా వరంగల్ రైల్వే స్టేషన్ కు ఈ నెల 31 తేదీ రోజున వస్తున్నటువంటి శ్రీ మందకృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలికేందుకు మాదిగ మాదిగ ఉపకులాల సంఘాల నాయకులుముఖ్య కార్యకర్తలు భారీ ఎత్తున వరంగల్ రైల్వే స్టేషన్ కు మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఇల్లంతకుంట మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో వరంగల్ తరలి వెళ్లేందుకు మాదిగ మాదిగ ఉపకులాల కుల బాంధవులు అందరికీ ఇల్లంతకుంట మండల పక్షాన కోరుతా ఉన్నాను. ఈ కార్యక్రమంలో,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గుండేటి రాజు.పసుల వెంకటి.కాసుపాక శంకర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తడకపల్లి భూమయ్య ,ఎం ఆర్ పి ఎస్ సావనపల్లి శంకర్. ఉపాధ్యక్షులు.పట్నం మహేందర్,కాసుపాక సురేష్ , కాసుపాక.కృష్ణ కాంత్. బెజ్జంకి తిరుపతి. బూత్కూరి ఆంజనేయులు.తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శివ శంకర మహా మహి ఆలయంలో వైశాఖ మాస అమావాస్య పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్వే 27 (నిజం చెపుతాం)శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం,మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ.శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో వైశాఖ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో



దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాష్ట్ర విశ్వకర్మ/విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మన్ శ్రీ లలుకోట వెంకట చారి,ఉప్పోజి భిక్షపతి, శ్రీను,రాజగోపాల్ చారి,మధు,దొబ్బేటి పురుషోత్తం, బ్రహ్మ చారి, శ్రీనివాస్, శ్రీధర్,పాలేర్ల గోపి,చిరంజీవి,శమీర్ పేట హనుమంత్ రెడ్డి,పూడూర్ కృష్ణ రెడ్డి,మామిళ్ల బాలరాజ్,గుండాల అనిల్ రెడ్డి,ముదిగొండ జగన్,నర్సింహ చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్, మహేష్, జగన్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్, వెంకటయ్య, కుమార్, భాస్కర్,చారి,గౌడ్,రాజు,సందీప్, సంతోష్,బంటి,శ్రీను,భూత్కూరి సాయి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# మీ ప్రైవేట్ బంగ్లనా ప్రభుత్వ ఆఫీసా:

**- గతంలో కనపడ లేదా ప్రోటోకాల్:**
**- ముఖ్య మంత్రి చిత్రపటం ఏర్పాటు చేయాలి:**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ:**



తంగళ్లపల్లి, మే 27, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన టోని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం పోటో ఉండాలి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ప్రైవేట్ బంగ్లనా? ప్రభుత్వ కార్యాలయమా? మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, శాంతి యుతంగా జరిపిన ర్యాలీపై బీఆర్ఎస్ గుండాలు దాడి చేశారు, దోచుకోడానికి వీలు లేకుండా పోవడంతో గుండాగిరి, దాదగిరికి బిఆర్ఎస్ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు.ఓడిపోయినప్పటికీ కూడా ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు అండగా ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేస్తుంటే బిఆర్ఎస్ నేతల కండ్లు మండుతున్నాయి అధికారులను, నాయకులను ఇష్టమొచ్చిన రీతిగా తిడుతూ గుండాల్లగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది, ప్రభుత్వ సొమ్ముతో కార్యాలయం కడితే ప్రోటోకాల్ పాటించారామీ ప్రైవేట్ ప్రోగ్రాంలకు అడ్డ కాదు, ప్రభుత్వ ఆఫీస్ అది వారి శాంతి భద్రతలకు భంగం కలిగించామని పోలీసులు మాపై కూడా లాఠీ ఛార్జీ జరిగిందని, ప్రభుత్వ కార్యక్రమాలకు రాకున్నా నేను చెప్పిందే నడవాలి, నా పోటో ఉండాలని అనుచరులను కేటీఆర్ ఉసిగోల్పోతున్నాడుకేటీఆర్ కుటుంబంలోనే ప్రోటోకాల్ లేదు, దయ్యాలతో పోల్చుకొనే పరిస్థితి ఏర్పడిందిసిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడడం సిగ్గుచేటు, తోట ఆగయా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పాత్రికేయ సమావేశం తప్పిదం కదా, ఇలాంటి నీచ సంస్కృతి నీ ప్రోత్సహించే నాయకులకు సిగ్గుందాలి, ప్రశ్నిస్తే దాడులు చేసినట్లు, మీరు తప్పులు చేసి మా నాయకులను విమర్శిస్తే ఊరుకోం అని, గొర్ల మీదా, బర్ల మీద, ఇసుక మీద దోచుకు తిన్నది మీరు, ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూ మిమ్మల్ని ప్రశ్నిస్తే మాపై అక్రమ కేసులు పెట్టిన ఘనత మీదని, ఇంకోసారి మా నాయకులపై అవాకులు చెవాకులు పేలితే ప్రత్యక్ష దాడులకు వెనుకాడమని అన్నారు.పాత్రికేయ సమావేశంలో ప్రవీణ్ జె టోనీతో పాటు మండల నాయకులు గుగ్గిల శ్రీకాంత్, బైరినేని రాము మునిగల రాజు సత్య శ్రీనివాస్ రెడ్డి మీరాల శ్రీనివాస్ కొత్త రవీందర్ గౌడ్ ఇటుకల మహేందర్, పొన్నం లక్ష్మణ్, గడ్డం మధుకర్ చోటు నరసన్న, భరత్ గుగ్గిళ్ల, కిషన్, ఎడ్ల తిరుపతి, బండి యోగి తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయహస్తం భరోసా. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



పెద్దమందడి రిపోర్టర్ మే 27 ( నిజం చెపుతాం)పెద్దమందడి మండల కేంద్రంలో ని పోతు రాజు కుర్మయ్య గారి కుటుంబానికి 5000 /- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి, టైలర్ రవి,బుచ్చన్న,రాఘాకృష్ణ,సాయిబాబా, స్వామి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లెబర్ ఆఫీసర్ ని కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు..



రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 27, (నిజం చెపుతాం)భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి భాస్కర్ రాజన్న సిరిసిల్ల జిల్లాకి నూతనంగా వచ్చిన లేబర్ ఆఫీసర్ నజీర్ ను మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు కోసం మాట్లాడి లేబర్ ఇన్స్ రేన్స్ క్లైమ్ లు అందించాలని లేబర్ ఆఫీసర్ నజీర్ సార్ కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి భాస్కర్ తో పాటు ఇమ్మడిశెట్టి సాయి కృష్ణ, బైరగోని శ్రీనివాస్, పిష ప్రశాంత్, వంగ బాను, పూర్మకింద అభినవ్ లు పాల్గొన్నారు.

# బలగం పూర్ణచందర్ గౌడ్కు పారా మౌంట్ అచీవ్మెంట్ వరల్డ్ రికార్డ్..







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 27 (నిజం చెపుతాం) వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ బలగం పూర్ణచంద్ర గౌడ్ కు పారామౌంట్ అచీవ్మెంటు వరల్డ్ రికార్డు నుంచి విశిష్ట గౌరవం లభించింది, గత 13 సంవత్సరాలుగా వినియోగదారుల శ్రేయస్సు కోసం పోరాడుతూ ఎన్నో అవగాహన కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు , రక్తదాన కార్యక్రమాలు, అనాధాశ్రయంలో ఉచిత డొనేషన్లు చేస్తూ సమాజంలో తనదైన సేవ పాత్రను పోషిస్తున్నందుకు ఈ పారా అమౌంట్ అచీవ్మెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అరుదైన అవార్డును పొందడం జరిగింది ఇట్టి అచీవ్మెంట్ గుర్చి బలగం కు పూర్ణచంద్ర గౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డు తనలో ఒక నూతన ఉత్తేజాన్ని నింపిందని ఇంకా ముందు ముందు అనేక వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు చేపడతానని సమాజంలో నాణ్యమైన వస్తు సామాగ్రిని ప్రజలకు అందే విధంగా తోడ్పడుతానని , దళారీ వ్యవస్థ, నిర్మూలనకై పాటుపడతానని వినియోగదారుల పరిరక్షణ చట్టం ని కాపాడుతానని తెలిపారు ఈ అచీవ్మెంటు కు సహకరించిన తనని వెన్న అంటూ ఉండి ముందుకు నడిపిన ధ నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ సాయి రమేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా తన సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినటువంటి పారా మౌంట్ అచీవ్మెంట్ వరల్డ్ రికార్డు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం.. అండగా నిలిచిన పీ జె ఫౌండేషన్



జయశంకర్ భూపాలపల్లి,రేగొండ (నిజం చెపుతాం) మే 27: భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మల్లాల రామకృష్ణ ఇల్లు మూడు రోజుల క్రితం కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు మరియు ఇంటిలోని సామాను మొత్తం కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, రామక్రిష్ణ ఇంటికి వెళ్లి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికి నిత్యవసర సరుకులు, మరియు 25 కిలోల రైస్ బ్యాగ్ అలాగే బట్టలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది అలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి మరియు వారి పిల్లను చదివించడానికి కూడా మా ఫౌండేషన్ ద్వారా మీ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు

# వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 27 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం గోపాల్ పేట మండలంలోని ఎదుట్ల గ్రామ ఐ.కే.పి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అకస్మాత్తుగా వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి తగు జాగ్రతకు తీసుకోవాలని సూచించారు.తేమ శాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లారీలు ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీల సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. మండలంలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అనంతరం కలెక్టర్ గోపాల్ పేట మండలంలోని ఆధునిక వ్యవసాయ గోదాములను సందర్శించారు. గోదాములో పడి ఉన్న పాత గన్ని బ్యాగులను తరలించి గోదాం ఖాళీ చేయించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.ధాన్యాన్ని త్వరగా తరలించడం, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, గోపాల్ పేట తహసిల్దార్ పాండు నాయక్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భూభారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 27 (నిజం చెపుతాం)మంగళవారం గోపాల్పేట మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భూభారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు.భూభారతిలో మొత్తము 573 దరఖాస్తులు రాగా అందులో 246 దరఖాస్తులకు నోటీసు లు జారి చేసినట్లు తహసిల్దార్ పాండు తెలిపారు.ఇందులో 155 సక్సెషన్ దరఖాస్తులు ఉండగా మిగిలినవి సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయి.స్పందించిన జిల్లా కలెక్టర్ తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి మిగిలిన వాటిని కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. జూన్ 2 వరకు భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించి జూన్ రెండవ తేదీన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసే విధంగా చూడాలని సూచించారు.తహసిల్దార్ పాండు నాయక్ డిటి తిలక్ రెడ్డి, ఇతర సిబ్బంది సమీక్షలో పాల్గొన్నారు.

## బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా కాట్రేవుల సింహాద్రి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 27:బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా చిట్యాల మండలం, గోపాలపూర్ గ్రామానికి చెందిన కాట్రేవుల సింహాద్రి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నాయకత్వంలో బీసీ విద్యార్థుల హక్కుల కోసం, బీసీ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా పరిధిలోని అన్ని కళాశాలలు, మండలాలలో కమిటీలను ఏర్పాటు చేసి బీసీల పోరాటాన్ని బలోపేతం చేయాలని సింహాద్రి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ప్రకటించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంగా ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చినందుకు మహనీయుల ఆశయ సాధన కోసం జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేస్తానని బీసీ విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



బయ్యారం:మే. 27.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బయ్యారం సొసైటీ మీటింగ్ హాల్ లో రైతులకు కోసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ నిర్మల, కేవీకే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై రైతులకు వానాకాలం సాగులో మెలుకువలు,పాటించవలసిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు.అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి పచ్చి రొట్టె విత్తనాలు పంట మార్పు గురుంచి రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బయ్యారం పాక్స్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొని రైతులకు రసాయనిక ఎరువులు వాడకం, యూరియా వాడకం తగ్గించవలసిందిగా రైతులకు సూచించారు. అదే విధంగా కేవీకే మల్యాల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విత్తన శుద్ధి ఎంపిక గురుంచి, వరిలో వెదజల్లే పద్ధతి లో కలుపు, యాజమాన్యం గురుంచి రైతులకు తెలియజేశారు.వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం కావల్సిందిగా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమనికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,కెవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు,ఏఓ రాజు,బయ్యారం మండల వ్యవసాయధికారి రాంజీ,కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతికుమార్,రాంబాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు రచన,తేజస్వి,అఖిల్,ఫయాజ్, నాగరజు, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగుతున్న హనుమత్ జయంతి వేడుకలు



మచిలీపట్నం, మే 27,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో హనుమత్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు.పట్టణంలోని హనుమాన్ దేవాలయాల్లో ఈనెల 22వ తేదీ నుండి జంతి వేడుకలు ప్రారంభ మయ్యాయి.స్వామివార్లకు అభిషేకాలు,తమలపాకులతో అర్చనలు,కుంకుమ పూజలు,అప్పాలతో,గారెలతో అలంకరణలు చేస్తున్నారు.అలాగే దేవాలయాల్లో భక్త బృందాలచే హనుమాన్ చాలీసా పారాయణము,భజనలు జరుగుతున్నాయి.అదేవిధంగా ఉత్సవాలు పురస్కరించుకొని దేవాలయాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి.ప్రధానంగా సుల్తాన్ నగరంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం,పరాను పేటలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, ఈడేపల్లిలో వేంచేసియున్న ఆంజనేయస్వామివారి దేవస్థానం,శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, రాజుపేట,శ్రీ వివేకానంద మందిరం,తదితర ఆంజనేయ స్వామి వారి దేవస్థానాల్లో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి...

**- యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి.**
**- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**







ఏటూరునాగారం(ములుగు) మే27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉదన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,జిల్లా మైనారిటీ వాల్ఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు



గూడూరు ప్రతినిధి మే 27 నిజం చెబుతాం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ : సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీయూడబ్ల్యూజే( ఐజేయూ ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణంలో మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి సంతాపం ప్రకటించింది..ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ( ఐజేయూ ) మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు అని,దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కొట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారుతెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి , వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్ గా వ్యవహరించారు... హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్...పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్... లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తులం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్ , తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసూ వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

# విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ బాట్" ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చులి

మహబూబాబాద్ మే 27 టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్ )మహబూబాబాద్ సర్కిల్ జె. నరేష్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ %ఉ+చీూణజూ% కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్ , ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది . అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది . ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి . ఇలా వివరాలను ఓకే చేయగానే కంప్లైంట్ కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూ లో కనపడుతాయి . అందులో కంప్లైంట్ కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు . కంప్లైంట్ ఐడి తో ఒక నంబర్ జెనెరేట్ అయ్యి మీ ఫిర్యాదు నమోదు చేయబడుతుంది . తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారికి నివేదించబడిందని అని వినియోగదారునికి సమాచారం రూపకంగా మెసేజ్ వెళ్తుందని తెలిపారు . అలా భవిషత్తులో కంప్లైంట్ ఐడి తో వినియోగదారుని సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని చెప్పారు కంప్లైంట్ పూర్తి అయ్యిన పిదప వినియోగదారునికి సమాచారంతో పాటు %×ఎ=ూ% ద్వారా కాల్ వెళ్తుంది. అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్ బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు . అలాగే %ఠఠఠ్.స్త్రఅజూఎఎశ్రీ .ఠశీఎ% వెబ్ సైట్ లో "వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి వాట్సాప్ చాట్ బాట్" ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి కూడా సేవలు పొందగలరని కోరారు

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి



తొర్రూరు మే 27(నిజం చెప్పుతాం) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని 143 హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఆర్ లెనిన్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ వేడుకల గోడపత్రికను 143 హెచ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. ఆర్ .లెనిన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టుతో కలిసి లెనిన్ మాట్లాడుతూ ఈనెల 31న హైదరాబాద్ ప్రాంతంలోని స్థానిక జలవిహార్ ఆడిటోరియం నెక్లెస్ రోడ్డు వేదికలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 25వ వసంతాల సంబరాలను జరుపుకుంటున్న తరుణంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన జర్నలిస్టు మిత్రులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి టీజేఎఫ్ ముందుంటుందని తెలుపుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం టీజేఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ తీగల కృష్ణారెడ్డి, 143 హెచ్ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వినోద్ రెడ్డి,జర్నలిస్టు సంఘం నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, నన్నపు రాజు నారాయణ రాజు,ఆకుతోట యాకయ్య, సదాశివుడు, సిరికొండ విక్రమ్, ఇమ్మడి రాంబాబు, బందు శ్రీధర్,సాదు సుమన్, మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, నాల్లం శ్రీనివాస్, యశ్వంత్,సైదులు, రమాకాంత్, శివ, మనోహరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**-సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్.**



బయ్యారం:మే. 27.(నిజం చెపుతాం)బయ్యారం మండలం సంతులాల్ బోడు పంచాయితీ లో సిపిఐ పార్టీ బయ్యారం మండల కౌన్సిల్ సమావేశం మంగళవారం కాంతమ్మ అధ్యక్షతన ఏర్పాటు చెయ్యగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన సందర్భంలో సయోధ్య కుదిరినప్పుడు ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపితే తప్పేంటి అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మావోయిస్టుల పేరుతో అమాయకులైన గిరిజనులను, ఆదివాసీలను, గోండులను చంపడం సరైనది కాదన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇడ్లు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.జూన్ 7వ తేదీన జరిగే బయ్యారం సిపిఐ మండల మహాసభను,సిపిఐ సీనియర్ నాయకులు బద్రునాయక్ యొక్క స్థూపం శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకన్న, నాదెండ్ల పద్మ గంగారబోయిన రాజు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ తో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మర్యాదపూర్వక భేటీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. నిజం బ్యూరో.. మే 27..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణం నూతన మునిసిపల్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన కె.వెంకట రాజా రాజేశ్వరరాజుతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మంగళవారం ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఈ సందర్బంగా నూతన మునిసిపల్ కమీషనర్ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందజేయడమే కాకుండా, సుమారు లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా డాక్టర్ జి. వి. రావు విజేతలుగా తీర్చిదిద్దిన వైనాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మునిసిపల్ కమీషనర్ స్పందిస్తూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి, ప్రత్యేకించి బాలికల విద్యను ప్రోత్సాహిస్తూ,తన వంతు కృషి చేస్తున్న మోడరన్ అధినేత డాక్టర్ జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.ఈ సందర్బంగా ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని జి. వి. రావు కి మునిసిపల్ కమిషనర్ ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. జి. వి. రావు స్పందిస్తూ సన్నద్ధత వ్యక్తం చేసారు.అనంతరం నూతన మునిసిపల్ కమీషనర్ ని జి. వి. రావు ఆత్మీయంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసారు. కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా శిక్షణా కార్యక్రమం




నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మే 27 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం,బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందికి, గ్రామ పంచాయతీ కార్యదర్శులుకు, గ్రామసచివాలయ సిబ్బందికి అంతర్జాతీయ యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికార్లు 1, 2, ఏపీఓ, ఏపీఎం, మెడికల్ సిబ్బంది , ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అశావర్కర్లు, బిక్కవోలు పంచాయితీ కార్యదర్శి , రెవిన్యూ సిబ్బంది, మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పాడ కొత్తపల్లిలో యోగాపై అవగాహన ర్యాలీ




పిఠాపురం కాంసెన్సీ యు.కొత్తపల్లి మండలం( నిజం రిపోర్టర్) మే 27 ఉప్పాడ కొత్తపల్లి మండల పరిధిలో అధికారులు యోగ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగ ఆవశ్యకత, యోగా ఆంధ్ర 2025 నిర్వహణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే



విధంగా ర్యాలీ నిర్వహించారు పలువురు అధికారులు యోగ యొక్క ఉపయోగల కోసం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తమ ఆరోగ్యం తమ కాపాడుకోడానికి యోగ తప్పనిసరిగ చేయాలని యోగ యొక్క మెలకువలు సూచనలు తెలియపరిచారు యోగా ట్రైనర్లు ఆధ్వర్యంలో మండల తాసిల్దారు ఎంపీడీవో తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ మండల తాసిల్దార్ ఎండిఓ ఎంపీడీవో ఉప్పాడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సచివాలయ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది యోగ ట్రైనర్లు పాల్గొన్నారు

# బండారి రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మండలి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 27 (నిజం చెబుతా%శీ%) ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ,సంఘ సేవకుడు ,నిగర్వి ,విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ .

# విద్యార్థులకు వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల పట్ల అవగాహన సదస్సు

**- డా.అడ్డాల**

కాకినాడ, మే 27 (నిజం ప్రతినిధి):స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న సాత్వా దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం సంధర్భంగా విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించి , వైద్యపరమైన అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రెసంటేషన్ ద్వారా అందరికీ అర్థం అయ్యేలా వివరించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూవైద్యపరమైన అత్యవసర పరిస్థితులు ఏ సమయంలోనైనా సంభవించవచ్చని, త్వరగా మరియూ సరిగ్గా చికిత్స చేయకపోతే ప్రాణాపాయం కావచ్చని, అనేక రకాల వైద్య అత్యవసర పరిస్థితులు ఉన్నప్పటికీ, కొన్ని ఇతర వాటి కంటే చాలా సాధారణమైనవని ,అవి గుండెపోటు: గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది, ఇది వెంటనే చికిత్స చేయకపోతే నిమిషాల్లో మరణానికి దారి తీస్తుంది. ఇది గుండె జబ్బులు, గుండెపోటు లేదా ఇతర వైద్య పరిస్థితుల వల్ల సంభవించవచ్చు.స్ట్రోక్: మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది, ఇది మెదడు దెబ్బతినడం లేదా మరణానికి కారణమవుతుంది. లక్షణాలు ఆకస్మిక బలహీనత, తిమ్మిరి, లేదా ముఖం, చేతులు లేదా కాళ్ళలో జలదరింపు, మాట్లాడటం లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది మరియు ఆకస్మిక తీవ్రమైన తలనొప్పి.మూర్ఛ (సరిపోతుంది): మూర్ఛ అనేది మెదడులోని విద్యుత్ కార్యకలాపాల యొక్క ఆకస్మిక పెరుగుదల, ఇది స్పృహ కోల్పోవడం, మూర్ఛలు లేదా కండరాల నొప్పులకు కారణమవుతుంది. ఇది మూర్ఛ, తల గాయం లేదా ఇతర వైద్య పరిస్థితుల వల్ల సంభవించవచ్చుశ్వాసకోశ బాధ: ఉబ్బసం, న్యుమోనియా లేదా ఇతర వైద్య పరిస్థితుల వల్ల ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నప్పుడు శ్వాసకోశ బాధ ఏర్పడుతుంది. లక్షణాలు శ్వాస ఆడకపోవడం, గురక, లేదా ఛాతీ బిగుతుగా ఉంటాయి.అలెర్జీ: శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ ఒక పదార్థానికి అతిగా ప్రతిస్పందించినప్పుడు అలెర్జీ సంభవిస్తుంది, ఇది దద్దుర్లు, వాపులు లేదా అనాఫిలాక్సిస్, తీవ్రమైన మరియు ప్రాణాంతక ప్రతిచర్యకు కారణమవుతుంది.గాయం: ట్రామా వలన సంభవించవచ్చు ప్రమాదాలు, పడిపోవడం లేదా ఇతర సంఘటనలు, ఇది విరిగిన ఎముకలు, తల గాయం లేదా అంతర్గత రక్తస్రావం కు దారితీస్తుంది. ఔషధ అధిక మోతాదు: ఒక వ్యక్తి చాలా మందులు లేదా చట్టవిరుద్ధమైన ఔషధాలను తీసుకున్నప్పుడు ఔషధ అధిక మోతాదు సంభవించవచ్చు, ఇది శ్వాసకోశ వైఫల్యం, కోమా లేదా మరణానికి దారితీస్తుందని




తెలిపారు.డా.శ్రీవల్లి మాట్లాడుతూప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం ప్రతి సంవత్సరం మే 27 న జరుపుకుంటారని, ఈ రోజు అత్యవసర వైద్యం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి మరియు అత్యవసర వైద్య సిబ్బంది యొక్క కృషికి గుర్తింపు ఇవ్వడానికి కేటాయించబడిందనిఈ సంవత్సరం థీమ్, మీ అత్యవసర సంరక్షణను అందించడం గర్వంగా ఉంది ప్రతిరోజూ కీలకమైన, ప్రాణాలను రక్షించే సేవలను అందించే అత్యవసర సంరక్షణ ప్రదాతల అంకితభావాన్ని అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు విద్యార్థులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల పిల్లలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలి

కాకినాడ, మే 27 (నిజం ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో స్థానిక శారదా దేవి గుడి వద్దనున్న మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల సమస్యలపై నిరసన ధర్నా జరిగింది. ఈధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల పిల్లలను రేషన్ కార్డులో యాడింగ్ చేయించుటగాని,తొలగించుడి గాని అవకాశం లేకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుపుదల చేస్తూ ముందు వైఖరి ప్రదర్శిస్తుందని, తిరుపతిలో వెంకటేశ్వర స్వామి చుట్టూ ప్రదర్శనలు చేసినట్టు సచివాలయాలు చుట్టూ రేషన్ కార్డులు నమోదు కొరకు ప్రదర్శనలు చేయవలసి వస్తుందని, పారిశుధ్య కార్మికుల పిల్లలు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, వారి ఉపాధివృత్తి కూలి పని అయినా వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంలో సచివాలయ సిబ్బంది



అలసత్వం వహిస్తున్నారని, సచివాలయాల్లో పలుమార్లు అప్లై చేసిన రేషన్ కార్డులు ఇప్పటికీ మంజూరు కావడం లేదని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలు వారికి అందరం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పారిశుధ్య కార్మికుల పట్ల చిత్తశుద్ధి తో వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందరికీ అందేటట్లు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన అన్నారు. రేషన్ కార్డులు



లేకపోవడం వల్ల విద్య, వైద్యం దూరమవుతుందని, ప్రజా ప్రతినిధులు కార్మికుల సమస్యలపై స్పందించాలన్నారు. నిరసన ధర్నా అనంతరం ఎడిసి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కటారి సత్యనారాయణ, గంట దివాకర్, ములికి నూకరాజు, నక్క లావరాజు, చని బోయిన నాగ సత్యనారాయణ, ములికి ప్రసాద్, తంగేళ్ల శ్రీను, గంట విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం...

**- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 27:-కాకినాడ రూరల్ వాకలపూడి హార్బర్ పేట లో ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ , కాకినాడ ఎంపీ శ్రీ తంగెల్లా ఉదయ్ శ్రీనివాస్ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎస్ ఎస్ వై)పదకం ద్వారా కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు ఆదాయం పెంచెందుకు మరియు జీవనోపాధి కలిపిస్తూ ఎన్నో పథకాలు అమలు చేస్తున్న సందర్బంలో భాగంగా డీప్ సీ ఫిషింగ్ డవలేప్మెంట్ లో మత్స్య కారుల జీవనోపాధి అభివృద్ధి మరియు తలసరి ఆదాయం పెంచడం కొరకు సాంప్రదాయ మత్స్య కారుడుకి స్టీల్ డీప్ సీ ఫిషింగ్ వెసల్ 2023-2024 సంవత్సరానికి సంబందించి కోటి



20 లక్షల రూపాయలు విలువ చేసే పథకానికి కరప గ్రామానికి చెందిన శ్రీ శిరంగిల సుధాకర్ లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారు. నేడు డీప్ సి షిపింగ్ ఓడను కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్ , ఎమ్మెల్సీ శ్రీమతి కర్రి పద్మశ్రీ , డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల బాబు తో కలిసి




ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తుంది అని తెలిపారు...ఈ కార్యక్రమం లో స్థానిక మత్స్య కార పెద్దలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు..

# కాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖ మాస అమావాస్య పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 27 ( నిజం చెబుతాం) ఉప్పల్ బాగా ఎత్తులో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో వైశ్యకమాస అమావాస్య సందర్భంగా విశేష హెూమాలు అభిషేకాలు పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి సరస్వతి పుష్కరాలను ముగించుకొని ఐదుగురు అఘోరాలు స్వామివారిని దర్శించుకుని భక్తులకు స్వామివారి ఆశీస్సులను అందజేశారు ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు కాలభైరవ స్వామి ఆలయంలో విశేష హెూమంలో పాల్గొన్న 26 జంటలకు ఆశీర్వాదాలు అందించారు వైశాఖ మాస అమావాస్య సందర్భంగా ఉప్పల్ సబ్ రిజిస్టర్ పాల్గొని గుమ్మడి వత్తులు వెలిగించి స్వామివారికి చూపించి అభిషేకంలో పాల్గొని కాలభైరవ స్వామి ఆశీస్సులు అందుకున్న అనంతరం ఆలయ కమిటీ సన్మానాన్ని అందుకున్నారు అనంతరము ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ ప్రాంతులు ద్వారా తీర్థప్రసాదాలు అందుకున్నారు, అనంతరం అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులందరికీ అభిషేకానంతరము తీర్థ ప్రసాదాలు అందించారు సుమారు 2000 మంది భక్తులు అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పోట్లూరి ఉపేందర్ రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి ఏలూరు నరసింహారెడ్డి స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అమెరికా, లండన్ పర్యటనకు బయల్దేరిన కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లండన్, అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముఖ్యంగా అమెరికాలోని డాలస్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాల్లో కూడా కేటీఆర్ పాల్గొంటారు.కేటీఆర్ తన పర్యటనలో భాగంగా మొదట యూకే వెళ్లనున్నారు. ఈ నెల 30న లండన్‌లో బ్రిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక "ఇండియా వీక్ 2025" సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. ఈ వేదికపై కేటీఆర్, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణల గురించి వివరించనున్నారు. తెలంగాణ విజయ ప్రస్థానాన్ని, అభివృద్ధి నమూనాని అంతర్జాతీయ సమాజానికి తెలియజేయనున్నారు.అదే రోజు వార్విక్‌లో, మొబిలిటీ టెక్నాలజీ రంగంలో తెలంగాణకు చెందిన ఆవిష్కరణలకు నిదర్శనంగా నిలిచిన ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (%ూణుూా%) నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఈ కేంద్రం మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఆటోమోటివ్ సంస్థలకు పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ) సేవలను అందించనుంది. ఇందులో అత్యాధునిక నీర్ షోర్ హార్డ్‌వేర్-ఇన్-లూప్ (%ఎ×ూ%) టెస్ట్ సెంటర్ కూడా ఉంది.యూకే పర్యటన ముగించుకున్న అనంతరం కేటీఆర్ అమెరికా వెళ్తారు. అక్కడ తెలంగాణ ఎన్ఆర్ఐలు నిర్వహించే పలు ముఖ్యమైన కార్యక్రమాలకు ఆయన హాజరవుతారు. జూన్ 1న టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగరంలో ఉన్న కొమెరికా సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ భారీ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వేలాది మంది ప్రవాస భారతీయులు పాల్గొంటారని అంచనా.జూన్ 2న కేటీఆర్, డాలస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ (యూటీ డాలస్)లో భారతీయ విద్యార్థులతో సమావేశమవుతారు. తన ప్రసంగాలు, పనితీరుతో యువతకు స్ఫూర్తిగా నిలిచే కేటీఆర్, ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌తో పాటు భవిష్యత్ భారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి ప్రసంగించనున్నారు.ఈ పర్యటనలో కేటీఆర్ వివిధ దేశాల మేధావులు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులతో సమావేశమై తెలంగాణ ప్రగతిని, ఇక్కడి అవకాశాలను వివరించనున్నారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. కేటీఆర్ యూకే, యూఎస్ పర్యటన పట్ల అక్కడి ఎన్ఆర్ఐలు, వ్యాపారవేత్తలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం.. డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలలోపు విలువ గల చిన్న యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## థియేటర్ల బంద్ వెనుక శక్తులపై విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా హాళ్ల నిర్వహణను పటిష్టంగా చేపట్టి, ప్రేక్షకులకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పవన్ తో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సమావేశమయ్యారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటన, ఆ తర్వాత శాఖాపరంగా తీసుకున్న చర్యల గురించి పవన్ కు దుర్గేశ్ వివరించారు.  ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు.కొత్త సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగతంగా కాకుండా, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (ఫిల్మ్ ఛాంబర్) ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించేలా పటిష్టమైన విధానాన్ని అమలు చేయాలని పవన్ స్పష్టం చేశారు. త్వరలో విడుదల కానున్న తన చిత్రం 'హరిహర వీరమల్లు'కు కూడా ఇదే నిబంధన వర్తిస్తుందని, నిర్మాత నేరుగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే ధరల పెంపు ప్రతిపాదనలు పంపాలని తేల్చిచెప్పారు. టికెట్ ధరలు, సినిమా హాళ్ల నిర్వహణ వంటి ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు.సినిమా హాళ్లలో టికెట్ ధరలతో పాటు తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి వాటర్ బాటిల్ ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చ జరిగింది. వీటి వాస్తవ ధరలు, విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలపై సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ జరిపి, ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాల వ్యాపారంలో గుత్తాధిపత్యం నడుస్తోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి దుర్గేశ్ కు సూచించారు. తినుబండారాల ధరలు అందుబాటులో ఉంటేనే ప్రేక్షకులు కుటుంబాలతో సినిమాకు వస్తారని, తద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై పన్నుల శాఖతో సమీక్షించాలని తెలిపారు.

## భారత్ తో చర్చలకు మేం సిద్ధం..

భారత్‌తో నెలకొన్న అన్ని వివాదాలపై చర్చలకు సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. కశ్మీర్, ఉగ్రవాదం, జల వివాదాలు, వాణిజ్యం వంటి కీలక విషయాలపై చర్చించి, శాంతియుత పరిష్కారం కనుగొనాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం నాలుగు దేశాల పర్యటనలో ఉన్న షరీఫ్, టెహ్రాన్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు.హల్గామ్ ఉగ్రదాడి, ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో కాల్పులు తీవ్రమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొద్ది వారాలకే పాక్ ప్రధాని నుంచి ఈ ప్రతిపాదన రావడం గమనార్హం. "కశ్మీర్, జల వివాదాలతో పాటు అన్ని సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం. వాణిజ్యం, ఉగ్రవాద నిరోధంపై కూడా మా పొరుగు దేశంతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని షరీఫ్ పేర్కొన్నారు.అయితే, పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) స్వాధీనంపై మాత్రమేనని భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలోనే స్పష్టం చేశారు. "ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో సాధ్యం కావు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి నడవవు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు. భారత్, పాకిస్థాన్ మధ్య చర్చలంటూ జరిగితే అవి కేవలం ఉగ్రవాదం, పీఓకేపై మాత్రమే జరుగుతాయని అంతర్జాతీయ సమాజానికి తెలియజేస్తున్నాను" అని మోదీ అన్నారు. కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని కూడా భారత్ అంగీకరించబోదని, ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని తేల్చిచెప్పింది.ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ, భారత్ యుద్ధ మార్గాన్ని ఎంచుకుంటే పాకిస్థాన్ తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. "కొన్ని రోజుల క్రితం మేం చేసినట్లే, వారు దూకుడుగా వ్యవహరిస్తే మా భూభాగాన్ని మేం కాపాడుకుంటాం. కానీ, నా శాంతి ప్రతిపాదనను వారు అంగీకరిస్తే, మేం నిజంగా శాంతిని కోరుకుంటున్నామని, చిత్తశుద్ధితో ఉన్నామని నిరూపిస్తాం" అని ఆయన అన్నారు.

## ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోము

ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు.తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది.ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని జగన్ ఆరోపణ

గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్‌కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్‌లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు.ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్-డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కార్యకర్తలే మా అధినేతలు, వారే మా ప్రాణం...

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, పార్టీకి ప్రాణశక్తితో పాటు ఆయుధం కూడా వారేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంగళవారం కడపలో ప్రారంభమైన మహానాడు తొలిరోజు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కడప గడ్డపై దీనిని నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తన మనసు ఉప్పొంగుతోందని, వారి త్యాగాలను ఎప్పటికీ వృథా కానివ్వమని, వారికి అన్ని విధాలా అండగా నిలబడి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ఈ విషయాన్ని ప్రతి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

## చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల కు నూతన భవనం ఏర్పాటు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 27 (నిజం చెబుతా%శీ%)చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల కోసం నూతన భవనం ఏర్పాటు కోసం హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ యోగిత రాణా ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలోఅదనపు తరగతి గదుల నిర్మాణం కోసం స్కూల్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్  నర్సింహా రెడ్డి ని గతంలో కలవగా నూతన భవనం ఏర్పాటు కోసం 236 లక్ష ల రూపాయల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది.  ఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని  స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్  తన దృష్టికి తీసుకురాగా ఈ రోజు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు వచ్చిన ఫైల్ ని  వెంటనే సాంక్షన్ చేయాల్సిందిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి  యోగితా రానా ని కోరడం జరిగింది. %దీ%హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా  సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో బడ్జెట్ అప్రూవల్ చేయించి శాంక్షన్ కి పంపుతానని హామీ ఇవ్వడం జరిగింది.  కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు

## పవన్ ఆదేశాలతో వెంటనే రంగంలోకి అధికారులు... థియేటర్లలో తనిఖీలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన ఆదేశాలతో అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. సినిమా హాళ్లలో తినుబండారాల అధిక ధరలు, నిర్వహణ లోపాలపై ఆయన దృష్టి సారించడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా కాకినాడలో ఈ తనిఖీల ప్రభావం స్పష్టంగా కనిపించింది.కాకినాడ సినిమా రోడ్డులో ఉన్న చాణక్య, చంద్రగుప్త థియేటర్లలో ఆర్డీవో, ఎమ్మార్వోలు, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దపూడి, కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా మార్చి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సినిమా హాళ్ల బంద్ ప్రకటన నేపథ్యంలో, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తమ శాఖ చేపట్టిన చర్యలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.సినిమా హాళ్లలో టికెట్ ధర కంటే పాప్‌కార్న్, ఇతర తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి మంచినీళ్ల సీసాల ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చించారు. వీటి వాస్తవ ధరలు, ప్రస్తుత విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ధరల నియంత్రణ చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.